ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగా సమస్యల పరిష్కారం

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి రంగరాజు, బుగత అశోక్

విశాలాంధ్ర- విజయనగరం క్రైమ్ : ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగా తడి, పొడి చెత్త కార్మికుల సమస్యలను పరిష్కరించుకో గలిగామని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎస్.రంగ రాజు, బుగత అశోక్ తెలిపారు. నగరపాలక సంస్థలో తడి, పొడి చెత్తలను ఇండ్ల వద్ద నుంచి సేకరించి పురవీధులను స్వచ్ఛంగా ఉంచి ప్రజలు రోగాల బారిన పడకుండా కాపాడుతున్న క్లాప్ వెహికల్ డ్రైవర్లకి పెండింగులో ఉన్న జీతాలు చెల్లించడంతో పాటు జీతాలు పెంచాలని తాము చేసిన పోరాటాలకు ఫలితం దక్కిందని వారు తెలిపారు. బుధవారం క్లాప్ వెహికల్ యార్డులో ఏ.పి. స్వచాంధ్ర క్లాప్ వెహికల్ డ్రైవర్స్ యూనియన్ (ఎఐటియుసి అనుబంధం) జిల్లా అధ్యక్షుడు పొడుగు రామకృష్ణ అధ్యక్షతన జరిగిన విజయోత్సవ కార్యక్రమంలో రంగరాజు,అశోక్ మాట్లా డుతూ ఏ పనిలోనైనా సమస్యలు ఎదుర్కొంటున్న కార్మికులకి అండగా నిలబడి సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరా టాలు చేసే కార్మిక సంఘం ఎఐటియుసి అని అన్నారు. 1920 లో ఆవిర్భవించిన నాటి నుండి 103 సంవత్సరాలుగా కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఎలాంటి పరిణామాలు ఎదురైన వాటికి లొంగకుండా కార్మికుల పక్షాన నిలబడి నిస్వార్థంగా పోరాటాలు చేసి సమస్యలు పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు మడమ తిప్పని పోరాటలు చేస్తున్న ఘనమైన చరిత్ర కలిగిన కేంద్ర కార్మిక సంఘం ఎఐటియుసి అన్నారు. 103 సంవత్స రాలుగా దేశవ్యాప్తంగా జరిగిన కార్మికవర్గ పోరాటాల్లో ఎఐటియుసి అగ్రభాగాన నిలబడిందని తెలిపారు. ఆ పోరాట పటిమతోనే క్లాప్ వెహికల్ డ్రైవర్ల పెం డింగులో ఉన్న జీతాలు సాధించుకోవడం జరిగిందన్నారు. ఈ నెల నుంచి జీతాలు కూడా పెంచుతామని హామీ ఇచ్చారని అన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ, జాబ్ కార్డు, వారాంతపు సెలవులు వర్తించే విధంగా చర్యలు తీసుకుంటామని డిసిఎల్ సమక్షంలో హామీ ఇవ్వడంతో ఉద్యమం వాయిదా వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల నుంచి హామీలు అమలు కాకపోతే మళ్ళీ ఉద్యమం పునరావృతం చేస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బంగారు శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు కాళ్ళ అశోక్, కె.సంతోష్, సహాయ కార్యదర్శులు ఏ. శ్రీనివాసు, కె రవి, కోశాధికారి ఆర్. సౌరి, విజయనగరం మున్సిపల్ కార్పోరేషన్లో 60 సచివాలయ పరిధిలో పని చేస్తున్న డ్రైవర్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : విశాలాంధ్ర నూతన సంవత్సర క్యాలెండర్లను ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాలాంధ్ర దినపత్రిక పాఠకుల మన్ననలు చూరగొంటున్నదని, ప్రజా సమస్యల పరిష్కారంలో నిరంతరం పాటుపడుతున్న విలేకరుల బృందానికి, పాఠకులకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వి.సత్యనారాయణ, ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ లక్ష్మణరావు, వార్డు సభ్యుడు సంతోష్, వైఎస్సార్సీపీ నాయకులు కదారి జయశంకర్, రిటైర్డ్ ఆర్మీ శంకర్, క్రికెట్ క్రీడాకారులు ప్రవీణ్, అంబటి యశ్వంత్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు (దివ్యంగులకు) ఉపకరణాలు పంపిణీతో పాటు ఆర్థిక అవసరాలు తీరుస్తూ, పింఛన్లు అందజేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ధన్యుడని, రాష్ట్రంలో పేదల అవసరాలు గురించి తీరుస్తున్న ఇలాంటి ముఖ్యమంత్రి దేశంలో మరెవరూ లేరని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఎస్.కోట చింతబడి ఆవరణలో గల ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.2.74 విలువైన ట్రైసైకిళ్ళు, వినికిడి పరికరాలను ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుతో కలిసి ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు బుధవారం పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న గొప్ప ఆలోచన చేసి ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రభుత్వం నుండి అమ్మఒడి, అలవెన్సులు, ఉపకరణాలు, ఫిజియోథెరఫీ లాంటి సౌకర్యాలు కల్పించడం అభినందనీయమన్నారు. కాగా దివ్యంగులకు అవసరమైన బాత్రూములు, మరుగుదొడ్ల నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కడుబండి, ఎమ్మెల్సీ రఘురాజు సచివాలయం ఇంజినీరుని ఆదేశించారు. జిల్లా కోఆర్డినేటర్ సూర్యారావు మాట్లాడుతూ జిల్లాలో దివ్యంగులకు రూ.29 లక్షలతో ఉపకరణాలు అందజేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వినిశెట్టి వెంకటరమణ, రాష్ట్ర డైరెక్టర్ వాకాడ రాంబాబు, సీనియర్ నాయకులు షేక్ రెహ్మాన్, వి.జగదీష్, కె.జయశంకర్, కె.అప్పయ్య, భవిత కేంద్రం ఇంచార్జ్ సత్యనారాయణ పాల్గొన్నారు.

ధాన్యం సేకరణ నిబంధనలు పాటించకపోతే చర్యలు

విశాలాంధ్ర - మెంటాడ : బుధవారం మండల కేంద్రమైన మెంటాడ రైతు భరోసా కేంద్రంలో ధాన్యం సేకరణ జరుగుతున్న పనితీరును స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.సూర్యనారాయణ పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి ధాన్యం సేకరణ జరపాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ధాన్యం సేకరణ సిబ్బందికి సూచించారు. ఎనిమిదో తారీఖున ట్రక్ సీటు తీయించి 11వ తారీఖున ధాన్యం పంపడంపై సిబ్బందిపై ఆయన అహ్రగం వ్యక్తం చేశారు. మీ తీరు మారక పోతే ఇంటికి పంపించడం జరుగుతుందని, పంపించిన ధాన్యం మిల్లర్లు, దింపడం లేదా, రసీదులు ఇవ్వడం లేదా, ఈ విషయములో సిబ్బంది తీవ్ర జాప్యం చేస్తున్నారని ఆయన అన్నారు. ఆర్బికే సిబ్బంది , వాలంటీర్లు, రైతులు కల్లాల్లోకి వెళ్లి శాంపిల్స్ సేకరించి, ఆ తరువాతనే ట్రక్ సీటు జనరేట్ చేయాలని, ముందస్తుగా ట్రక్ సీటు జనరేట్ తీయడం పట్ల అత్యుత్సాహం దేనికని మండి పడ్డారు. ధాన్యం సేకరణ విషయంలో రైస్ మిల్లు వద్ద ఆర్ఐ, సిఎస్డిటి, వీఆర్వోలు, ను ఉంచడం జరిగిందని అన్నారు. ధాన్యం సేకరణ విషయంలో ఎలాంటి ప్రలోభాలు జరిగిన సహించేది లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ధాన్యం సేకరణ సిబ్బంది సీఈవో ప్రసాద్, ఆర్ఐ, తదితరులు పాల్గొన్నారు.

అవంతీస్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - గరివిడి : స్థానిక గరివిడి, అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీలో బుధవారం ఉదయం ఘనంగా సంక్రాంతి పండుగ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తెలుగు సాంప్రదాయ దుస్తులను ధరించారు. మరియు కాలేజీ లో ఈ వేడుకలకు సిరిసంపదలతో తులతూగిన టువంటి పల్లె వాతావరణాన్ని రూపొందించారు. మరియు ఆవుపాలను కుండలో పొంగించి దానిలో కొత్త బియ్యం, కొత్త బెల్లం వేసి పొంగలి తయారు చేయడంతో ఈ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ వి.జాషువ జయప్రసాద్ మాట్లాడుతూ తెలుగింటి పండుగ సంక్రాంతి అని, ఈ సంస్కృతి, సాంప్రదాయాలు వారసత్వంగా నిలవాలని తెలియజేశారు. ఈ వేడుకల్లో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలు, గొబ్బెమ్మలు, ఎడ్లబండి అలంకరణ, భోగి మంటలు, విద్యార్థుల ఉపాధ్యాయుల ఆటపాటలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, ఏవో జి.అనిల్ కుమార్, వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాకారులను అభినందించిన టీడీపీ నియోజకవర్గ ఇంఛార్జి బేబీనాయన

విశాలాంధ్ర - బొబ్బిలి : ఈనెల 6 నుండి 8 వరకు హైదరాబాద్ కోట్ల.విజయభాస్కరరెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన మొదటి సౌత్ ఇండియా తైక్వాండో చాంపియన్షిప్ పోటీలలో బొబ్బిలి పట్టణానికి చెందిన రెడ్డి సృజన (బంగారు పథకం), రెడ్డి శ్రుతికీర్తన (వెండి పథకం) సాధించిన సందర్భాన్ని పురస్కరించు కుని తైక్వాండో కోచ్ ఎం.సుధాకర్ యాదవ్ బుధ వారం బొబ్బిలి కోటలో టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి బేబినాయనను కలిసారు. విజేతలు ఇద్దరినీ టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి బేబి నాయన అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించి మన ఊరుకి, ప్రాంతానికి, వారి తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ధాన్యం కొనుగోలులో మరింత పురోగతి సాధించాలి

జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్

విశాలాంధ్ర - విజయనగరం : జిల్లాలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియలో మరింత పురోగతి సాధించాలని, ఆ దిశగా సంబంధిత శాఖల అధికారులందరూ సమ న్వయంతో వ్యవహరించి తగిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ ఆదేశించారు. ఇప్పటి వరకు 2.42 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరగటం హర్షణీయమని పేర్కొన్నారు. అయితే అక్కడక్కడా చిన్నచిన్న సమస్యలు తలెత్తుతున్నాయని.. వాటిని పరిష్కరించి మరింత పురోగతి సాధించాలని నిర్దేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ, ఇతర అంశాలపై బుధవారం తన ఛాంబర్లో వివిధ విభాగాల అధికారులతో ఆయన సమీక్షించారు. కొనుగోలు ప్రక్రియ పూర్తయిన తర్వాత సమీపంలో ఉన్న మిల్లులకు ధాన్యం చేరుకొనేలా తగిన చర్యలు తీసుకోవాలని, సరిపడా వాహనాలను అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఎక్కడా అవతవకలు జరగకుండా కింది స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పూర్తి పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు. మిల్లులకు చేరిన వాహనాల తాలూక ట్రక్ షీట్ల జాబితాలను పరిశీలించుకోవాలని, వారి నుంచి రసీదు తీసుకోవాలని ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు ధాన్యం సేకరించేలా మండల, గ్రామ స్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయాలని జిల్లా స్థాయి అధికారులకు సూచించారు. తక్కువ సేకరణ జరిగిన చోట్ల ప్రత్యేక దృష్టి సారించి ప్రక్రియను వేగవంతం చేయాలని చెప్పారు. ధాన్యం, రవాణా భత్యానికి సంబంధించిన బిల్లులను ఎప్పటికప్పుడు చెల్లించాలని పేర్కొన్నారు. అలాగే కాల్ సెంటర్ ద్వారా మరిన్ని మెరుగైన సేవలందించాలని జేసీ సూచించారు. అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ ఆర్.బి.కె.లను, మిల్లులను తనిఖీ చేయాలని చెప్పారు. సమావేశంలో సివిల్ సప్లై డీఎం మీనా కుమారి, డీఎస్వో సుదర్శన్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి త్రినాథ స్వామి, హార్టికల్చర్ డీడీ జమదగ్ని, రవాణా శాఖ ఉప కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో తెర్లాం శాఖ గ్రంధాలయంలో బుదవారం సంక్రాంతి ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఈ పోట్లో గెలుపొందిన వారికి స్థానిక హైస్కూల్ హెచ్ ఎమ్ పి.పాపారావు చేతుల మీదగా బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు ఎం.శ్రీదేవి ,బి.ఉమామహేశ్వరి మరియు అంగణవాడి టీచర్ ఏ.శ్రీదేవి పాల్గొన్నారు అని స్థానిక గ్రంధాలయ అధికారి సి. హెచ్ కృష్ణ మూర్తి తెలిపారు.

ఆదర్శ పాఠశాలలో సంక్రాంతి సంబరాల

విశాలాంధ్ర - డెంకాడ : మండలంలోని అక్కివరం ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ సిహెచ్ సంధ్య ఆధ్వర్యంలో బుధవారం వైభవంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించారు భోగభాగ్యాలు భోగి మంటలు నూ త్యాలు చేశారు భోగిమంటలను పాఠశాల సిబ్బంది ఎంపీపీ భోగిమంటలు వెలిగించి సంక్రాంతి సంబరాలకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్య మాట్లాడుతూ భావితరాలకు సంక్రాంతి శోభతో ముడి పడిందని తెలుగువారి జీవన విధానాన్ని తెలియ పరిచేందుకే ఈ వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి గట్లాం సర్పంచ్ రాజు రఘు మండ సర్పంచ్ విష్ణు పాఠశాల కమిటీ చైర్మన్ ఎం రాము పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

'యువశక్తి'ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర - చీపురుపల్లి : ఈ రోజు చీపురుపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో వి.శివప్రసాద్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ప్రెస్మీట్ నిర్వహించడం జరిగింది విసినిగిరి శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ రేపు రణస్థలం జరగ బోయే యువ శక్తి కార్యక్రమానికి ప్రజలందరూ రావాలని పిలుపునిస్తూ నియోజకవర్గం నుండి సుమారు 50 వేల నుండి 60,000 వరకు జనసైనికులు కార్య కర్తలు ప్రజలు వచ్చే విధంగా కార్యాచరణ రూపొందించామని తెలియజేశారు. రేపటి సభలో వైసీపీ ప్రభుత్వం వైఫల్యాలు, అసమర్థతను చాటే విధంగా రేపు యువశక్తి కార్యక్రమం మా అధినేత పవన్ కళ్యాణ్ నిర్వహిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి చీపురుపల్లి నియోజకవర్గం మండల అధ్యక్షులు విసినిగిరి శ్రీనివాసరావు పెద్ది వెంకటేష్ రౌతు కృష్ణవేణి నాయుడు యడ్ల సంతోష్, జనసేన నాయకులు తుమ్మగంటి సూరి నాయుడు దంతులూరి రమేష్ రాజు రేగిడి లక్ష్మణరావు, టి. శంకరరావు మరియు జనసేన నాయకులు వీర మహిళలు జనసైనికులు హాజరయ్యారు.

లక్ష్మీపురంలో మునగ మొక్కల పంపిణీ

విశాలాంధ్ర - జామి : మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో వెలుగు ఆధ్వర్యంలో బుధవారం డ్వాక్రా సంఘ సభ్యులకు మునగ మొక్కల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీపీ ఎస్.అరుణ, మండల వైసీపీ కన్వీనర్ గొర్లె రవికుమార్‌లు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డ్వాక్రా సభ్యులకు మొక్క ఒక్కటింటికి రూ.2 చొప్పున అందజేసారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ మునగ చెట్లుతో ఎంతో ఉపయోగం ఉందని, ప్రతీ ఒక్కటి తయమ ఇళ్ళ వద్ద, కళ్లాల వద్ద మునగచెట్లు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఎన్నింటి విజయలక్ష్మి, వైసీపీ నేతలు ఎన్నింటి శేషు, విజినిగిరి సర్పంచ్ కిలారి సూర్యారావు, లక్ష్మీపురం నేతలు, వెలుగు ఎపిఎం మధుమహేష్, ఉపాధి హామీ థకం ఎపివోలు శేఖర్, కిరణ్మయితో పాటు స్థానికి ఫీల్డ్ అసిస్టెంట్, డ్వాక్రా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

అర్హతే కొలమానంగా పథకాల అందించాలి : కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర - పార్వతీపురం/సీతానగరం : ప్రతి ఒక్కరికీ అర్హత కొలమానంగా ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అందాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. సీతానగరం మండలం లక్ష్మీపురం, బూర్జ గ్రామ సచివాలయాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. గ్రామ సచివాలయం సిబ్బంది బయోమెట్రిక్ హాజరును పరిశీలించారు. సిబ్బంది సమయపాలనను పాటించాలని సూచించారు. గ్రామ సచివాలయ పరిధిలోని పేదలకు మంజూరైన ఇళ్ల నిర్మాణాలను అడిగితెలుసుకున్నారు. ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి వివరాలపై ఆరా తీశారు. సంతృప్తి వ్యక్తం చేశారు. సచివాలయం గోడపై జగనన్న తోడు, అమ్మ ఒడి, జగనన్న కానుక తదితర పథకాల లబ్ధిదారుల జాబితా లేకపోవడంతో తప్పనిసరిగా లబ్ధిదారుల వివరాలు సచివాలయంలో ప్రదర్శించాలని ఆయన ఆదేశించారు. ధాన్యం కొనుగోలు, ఇ క్రాప్ నమోదు, తదితర అంశాలను పరిశీలించారు. గ్రామాల్లోని పౌష్టికాహార లోపం, బరువు తక్కువ ఉన్న చిన్నారుల వివరాలను అంగన్వాడితో పాటు, సచివాలయంలో కూడా జాబితాను పొందుపరచాలని అన్నారు. ప్రతి ఒక్కరికి పారిదర్శకంగా సంక్షేమ పథకాలు అందించి ప్రజల మన్ననలు పొందాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప తహశీల్దార్ షేక్ ఇబ్రహం, లక్ష్మీపురం, బూర్జ గ్రామ సచివాలయ పంచాయతీ కార్యదర్శులు పరవాడ వెంకట నాయుడు, టి.శ్రీనివాసరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ శంకర్రావు, తదితరులు, పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు.బుధవారం మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు అధ్యక్షతన చైర్ పర్సన్ బోను గౌరీస్వరి,కౌన్సిలర్ల సమక్షంలో పురపాలక కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికులకు చీరలు, సబ్బులు, కొబ్బరి నూనె ఏక రూప దుస్తులు,సబ్బులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘం సాస్విత కార్మికుల సంక్షేమం కోరి వారి ఆరోగ్య పరిరక్షణకొరకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని అందులో భాగంగానే ప్రతీ ఏడాది మన ప్రభుత్వం అందచేస్తున్న విధంగానే ఈరోజు పురపాలక సంఘంలో బట్టలు, ఆరోగ్య పరిరక్షణ వస్తువులను అందజేయడం జరుగుతుంది అని కావున మీరంతా కూడా ఈ వస్తువలను చక్కగా సద్వినియోగం చేసుకోవాలని మీ ఆరోగ్యం జాగ్రత్తగా ఉంచుకోవాలి అని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐ గున్నేశ్వర రావు,పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, మంత్రి రవికుమార్, వెంకట్రావు, టి.శంకర్రావు, బోను అధినారాయన, వి నేతాజీ, శానీటరీ ఇన్స్పెక్టర్ మురళి మున్సిపల్ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

ఐరన్ ఫోలిక్ యాసిడ్ సిరప్‌లను తప్పనిసరిగా వాడాలి

విశాలాంధ్ర - బెలగాం : ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు ఐరన్ ఫోలిక్ యాసిడ్ సిరప్ లను క్రమం తప్పకుండా వేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం కృష్ణారాయపురం, పెదంకలాం గ్రామాలను డిఐఒ సందర్శించి అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు వైద్య సిబ్బంది వేస్తున్న ఐరన్ సిరప్స్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. 6. నెలల నుండి 5. సంవత్సరాల లోపు పిల్లలకు ప్రతి వారం రెండు సార్లు ఈ ఐరన్ సిరప్ లను క్రమం తప్పకుండా వేయాలని తద్వారా పిల్లల్లో రక్తహీనత నివారణకు, శారీరక ఎదుగుదలకు ఎంతగానో దోహద పడుతుందని సూచించారు. అదేవిధంగా ప్రతి నెలా పిల్లల బరువు ఎదుగుదలకు సంబందించిన రికార్డులను పరిశీలించారు. ఈ ఐరన్ సిరప్ ల వివరాలను సంబంధిత హెచ్ఐఎంఎస్ పోర్టల్ లో నమోదు చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. సార్వత్రిక టీకా కార్యక్రమాన్ని, టీకా నిర్వహణ కార్డులను డిఐఒ జగన్మోహన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పెదంకలాం పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ ఎం. రాధాకాంత్, సర్పంచ్ గుణుపూరు అన్నంనాయుడు, సూపర్ వైజర్ వరలక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రూ.11.39 కోట్ల 'జగనన్న తోడు' నిధులు విడుదల

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : జిల్లాలో జిల్లాలో 11154 మందికి 11.15 కోట్ల రూపాయలు జగనన్న తోడు నిధులు, 10866 మందికి 24.07 లక్షల రూపాయులు వడ్డీ తిరిగి చెల్లింపు నిధుల చెక్కులను లబ్ధిదారులకు జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ అందించారు. బుధ వారం ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంనుండి నిర్వహించిన కార్యక్రామానికి జిల్లాకలెక్టరు నిశాంత్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, లబ్ధిదారులు ఐ.టి.డి.ఎ. గిరిమిత్ర సమావేశ మందిరంనుండి వర్చువల్ గా హాజ రైనారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు లబ్దిదారులతో మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న వడ్డీలేని రుణాన్ని తీసుకొని స్వయం ఉపాధి పొందాలని, ఇప్పటికే వ్యాపారం గల వారు వారి వ్యాపారాన్ని ఈ నిధులతో వృద్ధిచేసుకోవాలని, సకాలంలో రుణ వాయిదాలు చెల్లిస్తే మరింత ఎక్కువరుణం పొంద వచ్చునని, చెల్లించిన వడ్డీ తిరిగి పొందవచ్చునని తెలిపారు. చిరు వ్యాపారాల చేస్తున్న మహిళలు ఏర్పాటుచేసిన స్టాల్ తిలకించి, వారు చేస్తున్న వ్యాపారాల గురించి అడిగి తెలుసుకున్నారు. పార్వతీపురం నియోజక వర్గంలో 3065 మందికి 306.50 లక్షల రూపాయలు చెల్లించగా అందులో 2228 మందికి కొత్తగా రుణం మంజూరు చేసారు. సాలూరు నియోజకవర్గం లో కొత్తగా ధరఖాస్తు చేసుకున్న 1639 మందితో కలిపి 2639 మందికి 263.90 లక్షల రూపాయలు, పాలకొండ నియోజక వర్గంలో కొత్తగా ధరఖాస్తు చేసుకొన్న 2258 మందితో కలిపి 2655 మందికి 265.50 లక్షల రూపాయలు, కురుపాం నియోజకవర్గంలో 903 కొత్త ధరఖాస్తుదారులతో కలిపి 2795 మందికి 279.50 లక్షల రూపాయలు మంజూరు చేసారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ., మెప్మా సిబ్బంది, లబ్దిదారులు పాల్గొన్నారు.

రక్షిత త్రాగు నీటి పథకం సద్వినియోగం చేసుకోండి



విశాలాంధ్ర - కురుపాం : జియ్యమ్మ వలస మండలం అంకవరంలో నాబార్డు నిధులు రూ.42 లక్షల తో నూతనంగా నిర్మించిన రక్షిత త్రాగు నీటి పథకంను మాజీ ఉప ముఖ్య మంత్రి, ఎమ్మెల్యే పాముల. పుష్పశ్రీవాణీ, మన్యం జిల్లా వైసీపీ అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్ రాజులు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంకవరంలో త్రాగు నీరు సమస్య గుర్తించి నాబార్డు నిధులు నలబై రెండు లక్షల రూపాయల రక్షిత త్రాగు నీటి పథకం నిర్మించటం జరిగిందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మూడడ్ల లక్ష్మీ, సర్పంచ్ నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి ఉపాధి పని కల్పించాలి

విశాలాంధ్ర - కొమరాద : గ్రామాల్లో అడిగిన ప్రతి ఒక్క ఉపాధి కూలీకి పని కల్పించాలని డ్వామా పిడి రామచంద్రరావు అన్నారు. బుధవారం మండలంలోని చోళ పదం గ్రామంలో ఉన్న జన్ని చెరువును పరిశీలించారు. అనంతరం చెరువు వద్ద పనిచేస్తున్న ఉపాధి వేతన దారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఇబ్బందులు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ ఉపాధి పనులు ప్రారంభించాలని ఏపీలో బాలకృష్ణకు ఆదేశించారు. వలసల నివారణకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక ఉపాధి పథకాన్ని అమలు చేస్తుందన్నారు. గొప్పదాని పథకంలో ఎటువంటి అవకతవకులు జరగకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సాఫ్ట్ వేరును ఏర్పాటు చేసిందన్నారు. ఉపాధి కూలీలు రెండు పూటలా పనికి వెళ్లాలని అలాంటప్పుడే కనీస వేతనాలు అమలు అవుతాయని తెలిపారు. ఉపాధి కూలీలకు ప్రతిరోజు పని కల్పించేలా ఫీల్డ్ అసిస్టెంట్లు పనిని ముందుగా గుర్తించాలని అన్నారు. ఉపాధి కూలీలకు పని కల్పించలేదని ఫిర్యాదులు వస్తే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. పనికి వెళ్లే ఉపాధి కూలీలకు రెండు పూటలా మెట్లు ఫోటోలు తీసి అప్లోడ్ చేయాలన్నారు. ఉపాధి వేతనదారులకు పనులు కల్పించడంలో ఫీల్డ్ అసిస్టెంట్లు నిర్లక్ష్యం వహించి రాదని స్పష్టం చేశారు.

బ్రిటిష్ కాలం నాటి జీవోలు తేవడం వైసీపీ అరాచక పాలనకు నిదర్శనం

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : బ్రిటిష్ కాలం నాటి జీవోలు తేవడం వైసిపి అరాచక పరిపాలనకు ఇదే నిదర్శనమని మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి జగదీష్, మాజీ ఎమ్మెల్యే టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బొబ్బిలి చిరంజీవులు అన్నారు. బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో లాల్ బహుదూర్ శాస్త్రి వర్ధంతి సభను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులను అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ జగదీష్, మాజీ ఎమ్మెల్యే చిరంజీవులు మాట్లాడుతూ లాల్ బహదూర్ శాస్త్రి భారత దేశ రెండవ ప్రధానమంత్రి, భారతదేశ స్వాతంత్ర్యోద్యమం లో ప్రముఖ పాత్రధారి పోషించారు అన్నారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం జీవో నెంబర్ ఒకటిని తెచ్చి ప్రజల్ను, ప్రజా ప్రజాసంఘాలు, ప్రతిపక్షాలు అందరిలో గందరగోళం తెప్పిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ ఉన్నత అధికారులు ఏకపక్షంగ్గా నిలబడి ప్రతిపక్ష నాయకుడి పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. బ్రిటిష్ కాలం తర్వాత ప్రజాస్వామ్యము వచ్చిందని మనదేశంలో ప్రత్యేక రాజ్యాంగం కూడా ఏర్పడిందని దానిని ఎన్నోసార్లు సవరణలు చేసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జి.రవికుమార్, కౌన్సిలర్ బడే గౌడ్ నాయుడు, మాజీ ఏఎంసీ చైర్మన్ రెడ్డి శ్రీనివాసరావు, మాజీ మండల అధ్యక్షులు గొంగడ రామ్మూర్తి, గంగాపురం టిడివి నాయకులు తాన్న ప్రసాద్, సంబంగే తిరుపతి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎంజెపవై ఆయుష్మాన్ భారత్ సర్వే

విశాలాంధ్ర - రేగిడి : రేగిడి ఆమదాలవలస మండలంలోని చిన్న శిర్లాం, అంబాడ వెంకటాపురం సచివాలయాలలో పిఎంజెఎవై ఆయుష్మాన్ భారత్ సర్వేను ఎంపీడీవో కాశీ విశ్వనాథ రావు పరిశీలించారు. ఆరోగ్య బీమా ప్రభుత్వం ద్వారా నిధులు సమకూరుస్తుందని అన్నారు. భారతదేశంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఎంపానెల్డ్ ఆసుపత్రులలో సెకండరీ, తృతీయ సంరక్షణ ఆసుపత్రిలో చేరడానికి ప్రతికుటుంబానికి ఏడాదికి 5 లక్షల రూపాయలకవరేజీని ఉంటుందన్నారు. పేదలకు అవగాహన కల్పించాలన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - సీతానగరం : ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందజేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సచివాలయం సిబ్బందిని ఆదేశించారు.బుదవారం సీతానగరం మండలం లోని లక్ష్మీపురం, బూర్జ గ్రామ సచివాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. సచివాలయం సిబ్బంది బయోమెట్రిక్ హాజరును పరిశీలించి సిబ్బంది సమయ పాలనను పాటించాలని సూచించారు. గ్రామ సచివాలయాల పరిధిలోని పేదలకు మంజూరైన ఇళ్ల నిర్మాణాలను అడిగి తెలుసుకున్నారు. ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి వివరాలపై ఆరాతీసి సంతృప్తి వ్యక్తం చేశారు. జగనన్న తోడు, అమ్మ ఒడి, జగనన్న కానుక తదితర పథకాల లబ్ధిదారుల జాబితా లేకపోవడంతో తప్పనిసరిగా లబ్ధిదారుల వివరాలు సచివాలయంలో ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపతహశీల్దార్ షేక్ ఇబ్రహం, ఎంపిడిఒ ప్రసాద్, ఈఓపిఆర్డీ వర్మ, ఎస్ ఐ నీలకంఠం, సర్పంచులు సత్యవతి వెంకటరమణ, దాసు, ల కార్యదర్శులు పరువాడ వెంకటనాయుడు, టి.శ్రీనివాసరావు, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

శాప్ పోటీలలో ఆదర్శ విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర - భామిని : జిల్లా స్థాయిలో శాప్ నిర్వహించిన బాక్సింగ్ పోటీలలో పతకాలు సాధించిన ఆదర్శ విద్యార్థినీ, విద్యార్థులు. ఉమ్మడి శ్రీకాకుళంలో జిల్లాస్థాయిలో నిర్వహించిన శాప్ బాక్సింగ్ కాంపిటీషన్లో ఆదర్శ పాఠశాల విద్యార్థులు వి రాజేష్, ఎన్ కే శాంతి, వి హారిక, సాయి నిశాంత్, పీ సాయిలక్ష్మి (5) స్వర్ణపతకాలు, కే జస్వంత్, సాయి నిఖిల్, ఎస్ జ్ఞానేశ్వరి, జీ స్పందన(5) రజత పతకాలు వి దివాకర్, ఏ జస్వంత్, పి సాయి గణేష్ (3)కాంస్య పతకాలు వివిధ విభాగాల్లో కైవసం చేసుకున్నట్లు బుధవారం ప్రిన్సిపాల్ రఘుపాత్రుని శివకుమార్ తెలిపారు. ఈ మేరకు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి శాప్ పోటీలకు పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం పట్ల. ఆయన విద్యార్థినీ, విద్యార్థులకు బాక్సింగ్ కోచ్ కుద్దనా. సోమేష్. వ్యాయామ ఉపాధ్యాయులు జి శివరాం ప్రసాద్ మరియు సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

చెరకు, గోగు పంటలను పండించే రైతులను ఆదుకోండి : లోక్ సత్తా

విశాలాంధ్ర - బొబ్బిలి : ఉమ్మడి విజయనగరం జిల్లాలో వరి తర్వాత అత్యంత ప్రాధాన్యత గల వాణిజ్య పంటలు అయిన చెరకు, గోగు పండించే రైతుల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని లోక్ సత్తా పార్టీ విజయనగరం జిల్లా అధ్యక్షులు ఆకుల దామోదర రావు అన్నారు. బుధవారం ఆయన చెరకు రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకుని తదనంతరం ఆయన మాట్లాడుతూ బొబ్బిలి పరిసర ప్రాంతాలలో ఒకప్పుడు చెరకు, గోగు పంటలను ఎక్కువగా పండించే వారని, ఇతర రాష్ట్రాలకు కూడా మన దగ్గర పండించిన గోగును ఎగుమతి చేసే సందర్భాలు మనం చూసాం. అలాంటిది నేడు ఈ రెండు పంటలు సాగు పూర్తిగా తగ్గి పండించే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముందు ముందు ఈ రెండు పంటలు పూర్తి స్థాయిలో కనుమరుగయ్యే పరిస్థితి కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ పరిస్థితికి ప్రధాన కారణం ప్రభుత్వ విధానాలే, ఏ ప్రభుత్వం అయినా మాది రైతు ప్రభుత్వం అని చెప్పుకోవడమే తప్పా రైతుల సమస్యలను పూర్తి స్థాయిలో అర్థం చేసుకుని వారికి న్యాయం చేసే పరిస్థితులు కల్పించడంలో విఫలమవుతున్నాయి. ఉమ్మడి విజయనగరం జిల్లాలో ఉన్న రెండు చక్కెర పరిశ్రమలు మూతపడ్డాయి, అలాగే పదకొండు జ్యూట్ మిల్లులు ఉండగా ప్రస్తుతం మూడు మాత్రమే తిరుగుతున్నాయి. ఈ పరిశ్రమలు పూర్తి స్థాయిలో తిరిగితే రైతు కూడా పంట పండించడానికి ఆశక్తి చూపిస్తాడు. నేడు ఆ పరిస్థితి లేదు. ప్రభుత్వం నుండి కూడా పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందడం లేదు. పాలకులు కూడా చూసీ చూడనట్టు వదిలేస్తున్నారు. కనీసం ఇకనైనా మన పాలకులు, అధికారులు చిత్తశుద్ధితో చెరకు, గోగు పంటలను పండించే రైతుల సమస్యలు తెలుసుకొని వారిని ఆదుకోవాలని అలాగే వారికి ప్రభుత్వం నుండి కూడా పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించే ఏర్పాటు చెయ్యాలని మా లోక్ సత్తా పార్టీ తరపున విజ్ఞప్తి చేశారు.

సత్యా కళాశాలలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : స్థానిక తోట పాలెం లో గల సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో తేదీ సంక్రాంతి సంబరాలను జరిపారు. ఈ కార్యక్రమంలో మొట్టమొదటిగా కళాశాల సంచాలకులు డాక్టర్.ఎం.శశి భూషణరావు భోగిమంటలను వెలిగించి కార్య క్రమాన్ని ప్రారంభించారు. తదనంతరం సంక్రాంతి పొంగలిని వండారు. విద్యార్థినులు రంగోలి , గాలిపటాల, తెలుగమ్మాయి తెలుగు అబ్బాయి పోటీలను నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు సంక్రాంతి పాటల డాన్సులతో అలరించారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. మరియు సత్య విద్యాసంస్థల తరఫున అధ్యాపక అధ్యాపకేతర బృందానికి సంక్రాంతి కానుకలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులందరూ చక్కని సంప్రదాయ దుస్తులలో కనువిందు చేశారు. ఇటువంటి కార్యక్రమాలను కళాశాలలో జరపడానికి ముఖ్యమైన కారణం మన సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థినీ విద్యార్థులకు తెలియచేయాలని ఉద్దేశ్యమే అని కళాశాల సంచాలకులు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం. వి.సాయి దేవ మణి అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

డీ పట్టా రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

విశాలాంధ్ర - కొమరాడ : ప్రభుత్వం డిపట్టా ఇచ్చిన రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నట్లు మండల తహసిల్దార్ సిహెచ్ రాధాకృష్ణ అన్నారు. బుధవారం ఉలిపిరి పంచాయితీ అల్లువాడ గ్రామంలో రెవెన్యూ అటవీ శాఖ అధికారులకు మధ్య ఉన్న భూ సమస్యను పరిశీలన కోసం వెళ్లారు. గతంలో గ్రామానికి చెందిన రైతులకు డిపట్టా కింద రెవెన్యూ భూమిని అప్పగించారని తెలిపారు. ఇచ్చిన భూమి అదే శాఖా అధికారులకు సంబంధించిందని చెప్పడంతో సంబంధించిన రైతులు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు నుంచి అధికారులకు రెవెన్యూ ఫారెస్ట్ కలిసి సర్వే జరిపి నివేదికలు అందించాలని కోర్ట్ ఆదేశించింది. దీంతో కోర్ట్ ఆదేశాల మేరకు రెవెన్యూ శాఖ అధికారులు భూములను పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా రెండు శాఖలకు సంబంధించిన భూములు హద్దులు గుర్తిస్తున్నట్లు అధికారులు తెలిపారు. 1979 నుండి ఆ భూములు రెవిన్యూ శాఖ కింద ఉన్నాయని తాసిల్దార్ తెలిపారు. హైకోర్టుకు నివేదిక సమర్పిస్తామని అధికారులు వెల్లడించారు. ఈ పరిశీలనలో ఫారెస్ట్ రేంజ్ లో త్రినాధరావు, ఫారెస్ట్ గౌరీ శంకర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, మండల సర్వేయర్ స్వామి నాయుడు, రెవెన్యూ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

13న శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు : కలెక్టర్ సూర్యకుమారి

విశాలాంధ్ర - విజయనగరం : ఈ నెల 13వ తేదీన శిల్పారామం వేదికగా సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి పేర్కొన్నారు. తెలుగు సంప్రదాయాలు ఉట్టిపడేలా సంబరాలను నిర్వహించాలని సంబంధిత ఏర్పాట్లు చురుగ్గా చేయాలని జిల్లా అధికారులను ఆమె ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంగా వ్యవహరించి సంబరాలను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. రంగ వల్లుల పోటీలు, తెలుగు వస్త్రధారణ పోటీలు నిర్వహించాలని చెప్పారు. ఆ రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు సంబరాలను నిర్వహించాలని తగిన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

ఓని ప్రభుత్వ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - పాలకొండ : మండలం, ఓని గ్రామంలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గంగిరెద్దుల వారి వేషధారణలో, హరిదాసుల వేషదారణలో కనిపించి కనుల విందుగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్రాంతి విశిష్టతను సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు బలగ నాగమణి, సహోపాధ్యాయులు కె. సూర్యనారాయణ, గంగు మోహనరావు, పి. శారదాకుమారి, పి. ఉమామహేశ్వరి, చిన్నారావు, విద్యార్థులు తల్లిదండ్రులు, యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పప్పుల చిట్టీ పేరుతో నిందితులు అరెస్టు : ఎస్పీ రాధిక

విశాలాంధ్ర -విజయనగరం క్రైమ్ : పప్పులు చీటీ పేరుతో మోసాలకు పాల్పడిన ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ ఎం. దీపిక నిందితుల వద్ద నుంచి 1.28 కోట్ల విలువ విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ కేసు కు సంబంధించిన వివరాలను ఎస్పీ వెల్లడించారు.పాల్పడిన ఎ.ఆర్.బెనిఫిట్ ఫుడ్ పేరుతో జిల్లాలో వివిధ ప్రాంతాల్లో సుమారు 24వేల మంది నుండి డబ్బులు వసూలు చేసి, మోసగించినట్లుగా ఇటీవల గుర్ల పోలీసు స్టేషనులో నమోదయింది.ఈ కేసులో ప్రధాన నిందితుడు (ఎ-1) కొండకరకాం గ్రామానికి చెందిన మజ్జి అప్పలరాజు, (ఎ-2) కొండగుంపాం గ్రామానికి చెందిన పతివాడ శ్రీలేఖ మరియు (ఎ-3) కొండకరకాం గ్రామానికి చెందిన మజ్జి రమేష్ ఒక బృందంగా ఏర్పడి, సంక్రాంతి పండుగకు 24 రకాల గ్రోసరీ సామాన్లు ఇచ్చేందుకు కొంతమంది ఏజెంట్లు సహకారంతో నెలకు రూ. 300/- లచొప్పున ఒక్కొక్కరి నుండి రూ.3,600/-లను వసూలు చేశారు.ఏ. ఈ తరహా చిట్టీని 2021లో నిందితుడు ప్రారంభించి,చిట్టీని విజయవంతంగా నిర్వహించడంతో, ఎక్కువ మంది ఈ సంవత్సరం చిట్టీ కట్టేందుకు ఆసక్తి చూపించారు. 24వేల మంది నుండి రూ. 8,09,74,300/-ల మొత్తాన్ని నిందితులు చిట్టీ పేరుతో వసూలు చేసారు. ప్రధాన నిందితుడు విజయవాడలో వాటర్ ప్లాంట్ క్రొత్తగా పెట్టేందుకు రూ.3.5 కోట్లను పెట్టుబడిగాపెట్టినట్లు, సకాలంలోప్లాంటు ప్రారంభం కాకపోవడంతో చిట్టీ కట్టిన వారికి గ్రోసరీ సామాన్లు అందించకపోవడంతో,పెద్ద సంఖ్యలో బాధితులు ఫిర్యాదు చేయడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అరెస్టు చేసిన నిందితుల నుండి రూ.15.18 లక్షల విలువైన 297.710 గ్రాముల బంగారు ఆభరణాలు,రూ. 44,12,900/- ల నగదు, రూ.29,95,000/- ల విలువైన భూముల డాక్యుమెంట్లును స్వాధీనం చేసుకోవడంతోపాటు, 5 బ్యాంకు ఖాతాల్లో ఉన్న రూ. 39,06,326/- ల నగదును సీజ్ చేశారు. అంతేకాకుండా వీరి పేరున16 వాహనాలు, రెండు వాటర్ ప్లాంట్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.స్వాధీనం చేసుకున్న భూముల మార్కెట్ విలువ ఎక్కువగానే ఉంటుందని, వీటిని కోర్టులో దాఖలు చేసి, విచారణ అనంతరం కోర్టు వారి అనుమతితో బాధితులకు అందజేసేందుకు పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు.

ఫోర్ట్ సిటీ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : పట్టణంలో ఉన్న ఫోర్ట్ సిటీ పాఠశాలలో బుధవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు భోగి సంక్రాంతి కనుమ పండుగలు యొక్క ప్రాముఖ్యతను పండగల యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులు నాటికల రూపంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కె ఏ పి రాజు(శివ) పండుగ మూడు రోజులు ప్రత్యేకతను, గాలిపటాల ఎగరవేయడంలో దాగివున్న సైన్స్ కు సంబంధించిన విషయాలను తెలియజేశారు. అలాగే హరిదాసు కీర్తనలు గంగిరెద్దు ఆటలు తదితర విషయాలను వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపాల్ గిరిజారాణి, అకాడమిక్ అడ్వైజర్ రోయినా ఖాన్ డైరెక్టర్లు మధు ,నీలిమ, అశోక్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

విజయనగరం టౌన్ : పట్టణంలో రింగురోడ్డు వద్ద ఉన్న నారాయణ పాఠశాల పైడితల్లి భవన్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి దేవి విచ్చేసారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేసే విధంగా పండుగ వాతావరణం పాఠశాలలో నెలకొంది. విద్యార్థులకు భోగి పళ్ళు, భోగిమంటలు వేసి భోగి పండుగను ,రంగవల్లులు, పొంగలి చేసి సంక్రాంతి పండుగను , పశువులను పూజించే పండుగ కనుమను కళ్ళకు కట్టినట్లు తెలియజేసారు. హరిదాసు వేషధారణ ద్వారా విద్యార్థులకు హరి సంకీర్తనలు చేసే హరిదాసును వివరంగా తెలిపారు. సంగీత నృత్య కార్యక్రమాలతో ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది ఎంతో ఆనందంగా సంబరాలు జరుపుకున్నారు.

సంప్రదాయాలను భావితరాలకు అందజేయడమే లక్ష్యం

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : సనాతన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందజేయడమే లక్ష్యంగా వాజి ఛానల్ గత 27 సంవత్సరాలుగా రంగోలి పోటీలను నిర్వహిస్తూ వస్తోందని వాజీ ఛానల్ మేనేజింగ్ డైరక్టర్ గణపతినీడి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం వాజీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది కూడా జనవరి 12వ తేదీన ఆనందగజపతి ఆడిటోరియంలో రంగోలి పోటీలను నిర్వహిస్తున్నామని అన్నారు.

నూకలవాడలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

విశాలాంధ్ర, - సీతానగరం : బలిజిపేట మండలం నూకలవాడ గ్రామ పంచాయతీలో బుధవారం సాయంత్రం ఇదేంఖర్మ కార్యక్రమాన్ని నియోజక వర్గ ఇంచార్జి బొబ్బిలి చిరంజీవులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంధర్భంగా సైకో పోవాలి సైకిల్ రావాలి పోస్టర్ ను బొబ్బిలి చిరంజీవులు, మండల టీడీపీ అధ్యక్షులు పెంకి వేణుగోపాలనాయుడు నాయకులు వాడాడ రాము, గర్భాపు ఉదయభానులు ఆవిష్కరణ చేశారు.నూకలవాడలో ఇదేమిఖర్మ మన రాష్ట్రానికి కార్యకమంలో బాగంగా ప్రతి ఇంటికి వెళ్ళి జగన్ రెడ్డి చేస్తున్న అరాచక పాలన గురించి ప్రజలకి తెలియజేయటం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో మండల, గ్రామ టీడీపి నాయకులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక వికాసం

విశాలాంధ్ర - శృంగవరపుకోట : క్రీడలతో మానసిక వికాసం, ఉల్లాసంతో పాటు శారీరక వ్యాయామం లభిస్తుందని తెలుగుదేశం పార్టీ నేత గొంప కృష్ణ అన్నారు. ఎస్.కోట పట్టనంలోని స్పార్టన్ ఇండోర్ స్టేడియంలో ఉత్తరాంధ్ర షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంటును టీడీపీ నేత కృష్ణ, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, ఎంపీటీసీ చంద్రశేఖర్ ప్రారంభించారు. టీములు వారీగా క్రీడాకారులకు బనియన్లు అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ షటిల్ బ్యాడ్మింటన్లో ఎస్.కోట క్రీడాకారులు జాతీయ స్థాయి వరకు రాణించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా పాల్గొనాలని సూచించారు. క్రీడల్లో రాణించిన వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాలు కూడా కల్పిస్తున్నారని గుర్తు చేశారు. క్రీడల్లో మరింతగా రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని పిలుపునిచ్చారు. కాగా ఉత్తరాంధ్ర షటిల్ టోర్న మెంటులో ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్ద విజేతలకు రూ.30 వేలు, రూ.20వేలు, రూ.15వేలు, రూ.10వేల చొప్పున నగదు బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. షటిల్ టోర్నమెంటు ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకన్న, ఎంపీటీసీ రాయవరపు చంద్రశేఖర్, జామి మండల టీడీపీ అధ్యక్షుడు లగుడు రవికుమార్, మాజీ సర్పంచులు దేవరాయలు, భవానీ పెద్దలు రవి, ఉపాధ్యాయుడు డీవీ సూర్యనారాయణ, రిఫరీ శివకుమార్, శ్రీకాకుళం, విశాఖపట్నం, నరసీపట్నం, చోడవరం, అనకాపల్లి, విజయనగరం, బొబ్బిలి, సాలూరు ప్రాంతాల క్రీడాకారులు పాల్గొన్నారు.

యువశక్తికి తరలిరండి
త్యాడ రామకృష్ణారావు (బాలు)

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : రణస్థలంలో జనవరి 12, గురువారం,జరగనున్న యువశక్తి కార్యక్రమానికి తరలి రావాలని, విజయనగరం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు, జనసేన పార్టీ సీనీయర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు) పిలుపునిచ్చారు. బుధవారం కామాక్షి నగర్, కలెక్టరేట్ పరిసర ప్రాంతాల్లో జనశక్తి గోడ పత్రికలను అంటించి విస్తృతంగా ప్రచారం చేశారు.ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ జనసేన నాయకులు గురాన అయ్యలు ఆధ్వర్యంలో గత పదిరోజులనుండి యువశక్తి కార్యక్రమానికి విజయనగరం నియోజక వర్గంలో విస్తృతంగా ప్రచారం చేపట్టామని,కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులతో సమావేశాలు, నియోజక వర్గం అంతటా కరపత్రాలు,గోడ పత్రికలను అంటించి ప్రచారం చేపట్టామని తెలిపారు. యువతీ యువకుల బంగారు భవిష్యత్ కోసం పవన్ కళ్యాణ్ తన బంగారు జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు పవన్ కళ్యాణ్ అని, యువత జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశ్యంతో పెడుతున్న యువశక్తి కి అందరూ విచ్చేసి సభను విజయవంతం చేయాలని కోరారు.

ఒలంపియాడ్ పరీక్షల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : నిరంతర పోటీ పరీక్షలకు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తూ విద్యార్థుల భవితకు ఉన్నత సోపానాలు నిర్మిస్తున్న శ్రీ చైతన్య విద్యా సంస్థలు ఇంటర్నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ (ఐఎన్‌టీఎస్ఓ) పరీక్షల్లో పట్టణంలో రింగ్ రోడ్డు వద్ద ఉన్న శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన విద్యార్థులు 490 మంది లెవెల్ టు కి ఎంపికైనట్లు పాఠశాల ప్రాంతీయ పర్యవేక్షకులు వి శ్రీనివాసరావు తెలిపారు. వీరికి అభినందనలు తెలియజేస్తూ పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీధర్ బాబు మాట్లాడుతూ కేవలం 104 మంది విద్యార్థులు ప్రాథమిక పాఠశాల నుండి 390 మంది విద్యార్థులు ఉన్నత పాఠశాల నుండి వీటికి ఎంపికైనట్లు తెలిపారు. శ్రీ చైతన్య విద్యార్థులు నిరంతరం ఎన్నో విజయాలను సాధిస్తూనే ఉన్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డీన్లు సాయి కిషోర్, అప్పలనాయుడు, సత్యనారాయణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ జగదీష్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

గోదాదేవి అమ్మవారి ఉత్సవాలలో తహశీల్దార్ దంపతులు

విశాలాంధ్ర - జామి : మండలంలోని అన్నమరాజుపేట లోని పుష్పగిరి పురాతన శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో గోదాదేవి అమ్మవారి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం గోదాదేవి అమ్మవారిని పసుపు కుంకుమలతో 108 మంది ముత్తయిదువులతో పెళ్లికూతురుగా ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ జి .హేమంత్ కుమార్ దంపతులు పాల్గొని అమ్మవారి ఉత్సవాలలో పాలుపంచుకున్నారు. అమ్మవారిని ముస్తాబు చేయడంతో పాటు ఊరేగింపును దంపతులిద్దరూ స్వయంగా చేపట్టారు .ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు ఫణి రాజు, స్థానిక సర్పంచ్ చెల్లూరి సూరిబాబు ఎన్నింటి శేషు , ప్రకాష్,టిడిపి నాయకులు ఎన్నింటి అప్పలరాజు, ముకుంద శ్రీను తదితరులు పాల్గొన్నారు

వసతి గృహాలకు నిత్యవసర సరుకులు సప్లై టెండర్లు

విశాలాంధ్ర - సీతంపేట : ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఆశ్రమ పాఠశాల లు, గురుకుల పాఠశాలలకు 35 రకాల నాణ్యమైన నిత్యవసర సరుకులు టెండర్స్ ద్వారా సప్లై చేయటకు ఐటిడిఏ ఎస్ఆర్ శంకరం సమావేశం మందిరంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి నవ్య ఆధ్వర్యంలో టెండర్స్ నిర్వహించారు. ఈ టెండర్స్‌లో 8 మంది పాల్గొని నాణ్యమైన సరుకులు సకాలంలో అందిస్తామని తక్కువ ధరకు సరుకులు కోడ్ చేసిన వారికి టెండర్స్ డిక్లేర్ చేయడం జరిగిందని పిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిసిసి డివిజనల్ మేనేజర్ సంధ్యారాణి, మేనేజర్ దాసరి కృష్ణా, ఏ టి డబ్ల్యూ మంగ వేణి, కార్యాలయం సూపరింటెంట్ దేశ్ తదితరులు పాల్గొన్నారు.

స్టేడియం పరిశీలించిన జిల్లా క్రీడా అధికారి మాధురిలత

విశాలాంధ్ర - సీతంపేట : ఐటీడీఏ గ్రీన్ ఫీల్డ్ స్టేడియం ను జిల్లా క్రీడా అధికారి మాదురి లత పరిశీలించారు క్రీడా మైదానంలో నిర్మించినటువంటి చింతటిక్ కోర్టులను మరియు స్టేడియం పనులను పరిశీలించారు. క్రీడాకారులకు నాణ్యమైనటువంటి క్రీడా కోర్టులను తయారుచేసి పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేడియం ఇంచార్జ్ జాకబ్ దయానంద్, స్టేడియం కాంట్రాక్టర్ ప్రసాద్ పాల్గొన్నారు.

వీరఘట్టంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

విశాలాంధ్ర - పాలకొండ : వీరఘట్టం మండల కేంద్రంలో, పట్టణంలో గడప గడపకు వైఎస్ఆర్ ప్రభుత్వం బుధవారం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ వి.కళావతి, పి.విక్రాంత్‌లు గడప గడపకు కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరఘట్టం పట్టణ పరిధిలో భోగివారి వీధిలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పరంగా అందుతున్న సంక్షేమ పథకాలను లబ్దిదారులకు అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలు సంక్షేమం కోసం, వారి ఆర్థిక పరమైన అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, ప్రతీ లబ్ధిదారునికి నేరుగా వారి ఇంటి వద్దకే అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భవిష్యత్‌లో మరింత అభివృద్ధి చేసే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జె.కన్నతల్లి, స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బోగి లతామాణిక్య చంద్రశేఖరరావు, ఎంపీపీ డి. వెంకటరమణ, కర్రి గోవిందరావు, డి.లలిత కుమారి, అభిమానులు, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనం చెల్లించాలి

విశాలాంధ్ర - రామభద్రపురం : అంగన్వాడీ కార్యకర్తలకు ప్రభుత్వము కనీస వేతనం కింద 26000 మంజూరు చేయాలని స్థానిక సిఐటియు నాయకులు బల్స శ్రీను డిమాండ్ చేశారు. బుధవారం తాసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడి కార్యకర్తలతో వివిధ సమస్యలపై శాంతియుతంగా నిరసన తెలియజేసి ఎంపీడీవో రమ మనికి వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. అనంతరం శ్రీను మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్లతో ప్రభుత్వము గొడ్డు సేఖరి చేయించుకుంటుందని అన్నారు. 10వ తేదీ దాటిన ఇంతవరకు జీతాలు వేయకపోతే సంక్రాంతి పండుగ ఎలా జరుపుకుంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఫేషియల్ యాప్ తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి నాయకులు వి సత్యవతి, జి అరుణ రాధా, లక్ష్మి, భవాని తదితరులు పాల్గొన్నారు.

జే.జే.యం నిధులతో ఇంటింటి కుళాయిలకు శ్రీకారం

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని రామస్వామి పేట పంచాయతీలో జల జీవన్ మిషన్ నిధులతో ఇంటింటి కుళాయిలు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. జలజీవన్ మిషన్ ద్వారా రూ26.3 లక్షలు నిధులు మంజూరు కాగా సర్పంచ్ వడ్లమాని శర్మ సారథ్యంలో బుధవారం ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు,వైస్ ఎంపీపీలు అడపా ఈశ్వరరావు,దాయిరి ముత్యాలమ్మలు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామానికి సంబంధించి జలజీవన్ మిషన్ ద్వారా రెండు విడతల్లో నిధులు మంజూరు కాగా మొదటి విడతలో 15.3లక్షలు మంజూరయ్యాయని,2వ విడతలో రూ.11లక్షలు మంజూరు కాగా మొదటి విడత నిధులతో పనులను ప్రారంభించారన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముమ్ములూరి జగన్నాథం, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మెరవల సత్యనారాయణ, సోంపురం ఎంపీటీసీ ఆకుల సత్యనారాయణ,నాయకులు సిరికి సత్యనారాయణ,బొడ్డు శ్రీనివాస్,జ్యోతి ప్రకాష్, అధికారులు ఎంపీడీఓ సాయి కూర్మనాద్ పట్నాయక్,ఆర్డబ్ల్యూఎస్ జేఈ దేవి,సచివాలయ పంచాయతీ కార్యదర్శి అప్పలనాయుడు, వర్క్ ఇన్స్పెక్టర్ కామేష్, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

96 మద్యం సీసాలతో ఒకరి అరెస్ట్, రిమాండ్

విశాలాంధ్ర - బొబ్బిలి : స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ ఆర్. జైభీమ్ ఆధ్వర్యంలో బాడంగి మండలం కోడూరు గ్రామానికి కు చెందిన సీర చంద్రయ్య అను వ్యక్తి, మద్యం సీసాలు రామభద్రాపురం నుండి అక్రమంగా రవాణా చేస్తుండగా కోడూరు గ్రామ పరిధిలో వద్ద పట్టుకుని కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించినట్లు విలేకరులకు తెలిపారు. మద్యం సీసాల అక్రమ రవాణా కు ఉపయోగించి న టీవీఎస్ ఎక్సెల్ వాహనాన్ని కూడా సీజ్ చేశారు.ఈ సందర్భంగా ఎవరైనా అక్రమంగా మద్యం సీసాలు మరియు నాటుసారాలు విక్రయిస్తే 9440902372 కు సమాచారం ఇవ్వవలసినది గా కోరారు.ఈ దాడుల్లో ఎస్.ఐ. చిన్నం నాయుడు, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ మాధవి, చంద్ర ప్రసాద్, జయరామ్, మరియు మహిళా పోలీస్ అరుణ వాలంటీర్, సంతోష్ లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

విశాలాంధ్ర - రామభద్రపురం : ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో ముగ్గురు వ్యక్తులకు గాయాలు అయ్యాయని స్థానిక ఎస్సై బి సురేంద్ర నాయుడు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని తారపురం గ్రామం వద్ద బుధవారం సాయంత్రం సాలూరు వైపు నుంచి వస్తున్న ఆర్టిసి బస్సు తారాపురం ఆంజనేయ స్వామి గుడికి సమీపంలో ఇటుక బట్టి వద్ద కొట్టక్కి గ్రామానికి చెందిన సామిరెడ్డి శంకర్రావు, సామిరెడ్డి కామినాయుడు, సామి రెడ్డి పోల్ నాయుడు, లుకలిసి ట్రాక్టర్ పై వస్తుండగా తారాపురం ఇటుక బట్టి వద్ద ట్రాక్టర్ ను ఆర్టీసీ బస్సు ఓవర్ ట్రాక్ చేస్తుండగా . సాలూరు వైపు నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు ట్రాక్టర్ వెనుక భాగం ట్రైలర్ కు ఢీ కొట్టింది. ట్రైలర్ను ఢీకొట్టడంతో ముందు ఉన్న ఇంజన్ భాగం రోడ్డుకి అడ్డంగా తిరగడంతో మరల ఆర్టీసీ బస్సు ఇంజన్ను ఢీ కొట్టింది ఈ ఘటనలో ట్రాక్టర్ నడుపుతున్న శంకర్రావుకు, ట్రైలర్ లో ఉన్న ఇద్దరు వ్యక్తులకు గాయాలయ్యాయి. గాయపడిన ముగ్గురును పోలీసులు స్థానికులు సహాయముతో 108 లో బా డంగి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇద్దరు వ్యక్తులు బాడంగీ లో చికిత్సపొందుతున్నారు. మరొక వ్యక్తి పరిస్థితి బాగా పోవడంతో విజయనగరం కేంద్ర ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సురేంద్రనాయుడు తెలిపారు.

అంట్టిపేట ఆర్బికే వద్ద రైతుల ఆందోళన

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని అంటిపేట గ్రామంలోని రైతు భరోసా కేంద్రం వద్ద రైతుల ధాన్యం కొనుగోలు చేసి, సత్వరమే సరిపడిన లారీలు పంపించాలని రైతులు ఆందోళనతో ధర్నా నిర్వహించారు. హుటాహుటిన సివిల్ సప్లై డిఎం దేవుళ్ళనాయక్, మండల వ్యవసాయధికారి అవినాష్, ఎస్ఐ నీలకంఠంలు చేరుకున్నారు. రైతులతో, రైతునాయకులతో మాట్లాడారు.అంటిపేట, ఆర్ వెంకంపేట, కాశాపేట, లచ్చయ్యపేట ఆర్బికేల్లో పదివేలు బస్తాలకి లారీలు పంపించాలని రైతుల డిమాండ్ చేశారు.

వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత

విశాలాంధ్ర - శృంగవరపుకోట : వైఎస్సార్సీపీ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఎస్.కోట లోని జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో శృంగవరపుకోట క్రికెట్ లీగ్ పోటీలను ఎమ్మెల్సీ రఘురాజుతో కలిసి ఎమ్మెల్యే శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ పోటీలను ఏర్పాటు చేస్తున్న స్థానిక యువకులను అభినందించారు. యువకులు క్రీడా స్ఫూర్తితో పోటీల్లో తలపడాలని సూచించారు. ఇక విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా పాల్గొనాలని కోరారు. ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ జిల్లాలోనే క్రీడల ఖిల్లాగా ఎస్.కోట నియోజకవర్గం నిలుస్తోందని, షటిల్ బ్యాడ్మింటన్, వాలీబాల్, క్రికెట్, కబడ్డీలో చక్కటి క్రీడాకారులు ఉన్నారని గుర్తు చేశారు. క్రమశిక్షణతో క్రికెట్ లీగ్ పోటీలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. క్రికెట్ లీగ్ నిర్వాహకుడు అంబటి యశ్వంత్ మాట్లాడుతూ ఈ పోటీల్లో విజేతలకు వరుసగా రూ.45వేలు, రూ.35వేలు చొప్పున నగదు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం, ఎంఈఓ సత్యనారాయణ, నాయకులు వాకాడ రాంబాబు, పినిశెట్టి వెంకటరమణ, కూనిరెడ్డి వెంకటరావు, పెనగంటి జగదీష్, కదారి జయశంకర్, కె.అప్పయ్య, స్థానిక యువకులు పాల్గొన్నారు. క్రీడాకారుల కోరిక మేరకు క్రీడామైదానం అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కడుబండి, ఎమ్మెల్సీ రఘురాజు హామీనిచ్చారు.

లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించాలి

విశాలాంధ్ర - బెలగాం : జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 11వ తేదిన జిల్లా కోర్టు నందు నిర్వహిస్తున్న లోక్ అదాలత్ ఉపయో గించుకొని కక్షిదారులు తమ కేసులను పరిష్క రించుకోవాలని రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్. దామోదరరావు తెలిపారు. కోర్టులలో పెండింగులో ఉన్న సివిల్, క్రిమినల్ కేసుల కక్షిదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారి కేసులు పరిష్కరించుకోవాలని తెలిపారు. కేసుల పరిష్కారానికి రాజీ మార్గమే ఉత్తమమార్గమని, కేసులు పరిష్కారం చేసుకొని డబ్బు, సమయం ఆదా చేసుకోవాలన్నారు. బుధవారం జిల్లా కోర్టు చాంబరులో పోలీసు, యితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి, పోలీసు స్టేషన్ వారీగా పెండింగ్ కేసుల వివరాలు సమీక్షించారు. వాటిలో సాధ్యమైనన్ని కేసులు లోక్ అదాలత్‌లో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకో వాలని తెలిపారు. ఉద్యోగులు సమాజ హితం కోసం పనిచేయాలని, న్యాయ సేవా సంస్థ పది అంశాలకు సంబంధించి పనిచేస్తున్నదని, అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ సేవలను, అమలు చేస్తున్న పథకాలను సామాన్యుడి చెంతకు చేర్చాలని తెలిపారు. విద్యాశాఖ పాఠశాలలలో బడిమానివేసిన విద్యార్థులను గుర్తించి వారిని పాఠశాలలకు పంపే విధంగా ప్రోత్స హించాలని, తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ యివ్వాలన్నారు. కుటుంబ విలువలను కాపాడే విధంగా జీవనం ఉండాలన్నారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి జి. యజ్ఞ నారాయణ, అడిషనల్ జుడీ షియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ డి.సౌజన్య, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ. రమేష్, అడిషనల్ ఎస్పీ ఒ. దిలీప్ కిరణ్, డిఎస్పీలు ఎ.సుభాష్, జి.వి కృష్ణారావు, పోలీసు అధికారులు, న్యాయవాదులు, కార్మికశాఖ అధికారులు పాల్గొన్నారు.